పట్టుమని పదిమాసికలు కొలిపించలేను. ఇది అంతా తన అన్నపన్నాగమే అనుకున్నాడు. అతనికి శక్తివుంటే అన్నను నిల్చున్నపాళాన కొరతవేయించే వాడు. దరిద్రుడు! ఏంచేస్తాడు?

అతను చెప్పిన మాటలకు భార్యా మెగ త్రోసింది. కడుపులోకి గంజిలేక తనూ భార్యా పస్తుంటే, కడుపులో చల్ల కదలకుండా అన్నకుటుంబం పడుకుంది కన్నెరుగకుండా. ఆ కారు చీకట్లో ఆయింటివేపు చూస్తూవుంటే అతని గుండెల్లోకి మంట ప్రజ్వరిల్లింది. ఒళ్ళంతా తేళ్లు ప్రాకినట్లయింది. అతనిలోవున్న రాక్షసత్వం వేయిపడగలతో తాండవమాడుతూ వుంది. సముద్రంలో అలల్లాగా దుష్టభావనలు వొకటి తరువాత వొకటి ముందుకు త్రోసుకు వస్తూవున్నై. ఆభావ పరంపరలతో అతని తల్ల బ్రద్దలైపోతూవుంది. ఖూనీ చేసేముందు మనుష్యుడు వొళ్ళంతా గజగజ లాడేటట్లు అతని ప్రతి వెంట్రుకకూడా స్పరిదిస్తూవుంది. అతనొక అగ్నిపర్వతంలాగా సెగలు పొగలు క్రక్కుతున్నాడు.

* * *

పిల్లా జెల్లా గొల్లుమంటూ వీధిలోకి వచ్చారు. మాలపల్లి అంతా లేచింది. కొండడియిల్లు భగ భగా మండిపోతూవుంది. కొండడు మంటనుండి సామాను తేవడంలో వొళ్ళంతా కాలి కమిలిపోయింది. అగ్నిదేవుడు ఆకలితోవున్నట్లు రాజిగాడి యిల్లుకూడా ఆరిగిస్తూవున్నాడు. ఇక్కడ కొండడి ప్రాణాలు అనుమానంలోపడ్డాయి. అందరిలో తమ్ముణ్ణి పిల్చి "తమ్ముడూ! పిల్లలు" అన్నాడు. రాజిగాడు "నేనే పాపాత్ముణ్ణి—" అంటూ వుంటే "చాలును. తెలుసు. ఇద్దరం అన్నదమ్ములం" అంటూ కళ్ళుమూశాడు. అప్పటికే సగంపల్లిని జీర్ణంచేసుకొన్నాడగ్నిహోత్రుడు.

నూతనముగా ప్రచురింపబడిన కలిక అను కథల సంపుటమునుండి.

ఆంధ్రభూమి

సంచికలు సంపుటములుగా కట్టబడియున్నవి.

| | |
|---|---|
| మొదటి సంవత్సరపు పండ్రెండు సంచికలుగల సంపుటము : | రూ 3—0—0. |
| రెండవ సంవత్సరపు పండ్రెండు సంచికలుగల సంపుటము : | రూ 3—0—0. |
| మూడవ సంవత్సరపు పండ్రెండు సంచికలుగల సంపుటము : | రూ 1—8—0. |
| నాలుగవ సంవత్సరపు పండ్రెండు సంచికలుగల సంపుటము : | రూ 1—8—0. |

9–0–0 వెలగల ఈ నాలుగు సంపుటములు ఒకేసారికొను గ్రంథాలయములకు రూ 7–0–0 కు కే ఈయబడును.